నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
గురువారం
3,ఏప్రిల్ 2025

# పెదపాడు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్త సహాయక రాలు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**దెందులూరు ఏప్రిల్ 2 నవ భూమి :**పెదపాడు స్త్రీ శిశు క్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టు పరిధిలోని దెందులూరు .పెదవేగి పెదపాడు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ మరియు సహాయకురాల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పెదపాడు ప్రాజెక్టు అధికారి కె విజయలక్ష్మి తెలిపారు. ఖాళీలు వివరాలు ఇలా ఉన్నాయి. అంగన్వాడీ కార్యకర్త బాపిరాజు గూడెం కోడ్ నెంబర్ 147 ఎస్సీ. రాయన్నపాలెం కోడ్ నెంబర్ 25 జనరల్. సీతారామపురం కోడ్ నెంబర్ 44 జనరల్ కేటగిరి. ఏపూరి కోడ్ నెంబర్ 54 బీసీ బి సంబంధించి అంగన్వాడీ టీచర్ల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వీటితోపాటు అంగన్వాడి సహాయకురాలుగా రామసింగవరం కోడ్ నెంబర్ 130 మైనార్టీలకు. వేగివాడ కోడ్ నెంబర్ 151 బీసీ బీకు బాపిరాజు గూడెం కోడ్ నెంబర్ 147 ఎస్సీ కు. జగన్నాధపురం కోడ్ నెంబర్ 150 ఎస్సీ. రాయన్నపాలెం కోడ్ నెంబర్ 154 ఎస్సీ. చింతలపాటి వారి గూడెం కోడ్ నెంబర్ 155 ఎస్సీ. వడ్డిగూడెం కోడ్ నెంబర్ 34 బీసీ ఏ. వసంతవాడ కోడ్ నెంబర్ 23 బి సి డి. పెదపాడు కోడ్ నెంబర్ 3 ఎస్సీ. శ్రీరామ వరం కోడ్ నెంబర్ 121 ఎస్సీ. పోతునూరు కోడ్ నెంబర్ 148 ఎస్సీ. సత్యనారాయణపురం కోడ్ నెంబర్ 119. బి సి డి. పోతునూరు కోడ్ నెంబర్ 149 బీసీ డీ. మలకచర్ల కోడ్ నెంబర్ 104 ఎస్సీ రిజర్వేషన్ ప్రాతిపాదికన దరఖాస్తు చేసుకునేవారు స్థానికులైన వివాహిత మహిళలు మాత్రమే అర్హులని వయసు ఒకటి ఏడూ 2025 నాటికి 21 సంవత్సరాలు నిండి 30 సంవత్సరాల లోపు ఉండాలని కనీసం పదవ తరగతి ఉత్తర్ణె ఉండాలని టిసి తప్పనిసరిగా జతపరచవలనని దివ్యాంగులైనచో అతి తక్కువ స్థాయి అంగవోగాలు కలిగి ఉన్న వారికి మాత్రమే పరిశీలించడం జరుగుతుందని అదనపు విద్యార్హతలు ఉన్నప్పటికీ ప్రాముఖ్యత ఇవ్వబడుదని తెలిపారు

## దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలో వివిధ కార్పొరేషన్ స్వయం ఉపాధికి ఇంటర్వ్యూలు





**దెందులూరు ఏప్రిల్ 2 నవభూమి:** వివిధ కార్పొరేషన్ల నుండి స్వయం ఉపాధి పధకము క్రింద ఋణాల మంజూరుకు సంబంధించి లబ్దిదారుల ఎంపికకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులలో దెందులూరు, సానిగూడెం, శ్రీరామవరం, కొవ్వలి, దోసపాడు మరియు పోతునూరు పంచాయతీలకు చెందిన 395 అభ్యర్థులలో 254 మంది హాజరైఉన్నారులి. మిగిలిన పంచాయితీల అభ్యర్ధులు లిది.03.04.2025న మండల పరిషత్ కార్యాలయము, దెందులూరు నందు జరుగు ఇంటర్వ్యూలకు ఉదయం 10:00 గం. లకు అప్లికేషను, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంటు మరియు ఇతర సంబంధిత ధృవపత్రములతోలి హాజరు కావలసినదిగా తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు 63 పరీక్షలు నిర్వహించండి

### ల్యాబ్ టెక్నీషియన్ ఆదేశించిన డిఎంహెచ్ఓ ఈ బి దేవి




**అనంతపురం ఏప్రిల్ 02 నవభూమి :**జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ సమావేశ భవనం నందు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి అధ్యక్షతన జిల్లా నందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వుండు ల్యాబ్ టెక్నీషియన్స్ కు నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ జబ్బు లతో వచ్చే వ్యాధి గ్రస్తులకు అపరిధిలో చేయగలిగే 63 పరీక్షలు లో వారి పరిస్థితిని బట్టి డాక్టర్ సలహా మేరకు నాణ్యమైన పరీక్షలు తప్పని సరిగచేయాలని ఆదేశించారు ,మరీముఖ్యంగా వ్యాధి గ్రస్తునికి వ్యాధి నిర్ధారణ జరిగినప్పుడే వ్యాధిని నయం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ,అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ల్యాబ్ టెక్నీషియన్స్ నిర్వహించే రికార్డ్స్ ని వారికి పంపిణీ చేశారు .ఈ కారక్రమంలోజిల్లా మలేరియా అధికారి ఓబులు , అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ ,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు .

## భూముల రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర భూపరిపాలన ఆదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డి



**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భూపరిపాలన ఆదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలన ఆదనపు కమిషనర్ జిల్లా కలెక్టర్లతో భూముల రీసర్వే,నీటి పన్ను వసూలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల రీ సర్వేని ప్రభుత్వం విధించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ భూములకు సంబంధించి సాగునీటి పన్ను వసూలు చేయడానికి చర్యలుతీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూఅధికారి జి.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత జీవితంలో క్రీడలు అత్యంత ప్రాముఖ్యం

**బాపట్ల-నవభూమి :** యువకులు క్రీడలను తమ జీవితంలో ప్రాముఖ్యమైన అంశంగా పెట్టుకుని వాటిలో అధికంగా రాణించాలని కర్లపాలెం మండల వైసీపీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు తెలిపారు.కర్లపాలెం మండల పరిధిలోని నర్రావారిపాలెం గ్రామంలో కోన ప్రీమియర్ లీగ్ పదవ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు.మొదటి బహుమతిని కోన నిఖిల్,రెండవ బహుమతిని మార్పు బెనర్జీ,మూడో బహుమతిని యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. వ్యక్తిగత బహుమతులను నర్రా వెంకట సుబ్బారావు,మరక మాధవ గోపి,మరక రాజు,నర్ర గోపి అందిస్తున్నారు.మొదటి మ్యాచ్ ఎంవి రాజుపాలెం,పెద్ద పులుగువారిపాలెం జట్ల మధ్య జరిగింది.అనంతరం వైసిపి నాయకులు మార్పు బెనర్జీ మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు లేకుండా మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడాకారులు అభినందనలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో దబ్బుకూటి పృధ్వీరాజ్,యల్లావుల వేణు,అక్కల వెంకయ్య స్వామి రెడ్డి నంగు రామకృష్ణారెడ్డి,నర్ర మణికంఠ,మరక బద్రి,అక్కల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా ప్రజలకు నాణ్యమైన

# వైద్య సేవలు జిజిహెచ్ ద్వారా అందించాలి

◆ జిజిహెచ్‌లో రోగులకుపెట్టే భోజన నాణ్యతను స్వయంగా తిని పరిశీలించినజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, ఏప్రిల్ 02 నవభూమి :**జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అనంతపురం జి ఎం హెచ్ మరియు జి జి హెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని పనివేళల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. బుధవారం స్థానిక అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులందరూ తమవృత్తి ధర్మాన్ని విస్మరించరాదన్నారు.అంతేకాక జి ఎం సీ జీ జి హెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని పనివేళల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అకడమిక్ యాక్టివిటీకి పూర్తి బాధ్యత వహిస్తారన్నారు.రోగి సంరక్షణకు సంబంధించి మొత్తం బాధ్యతలను సూపరింటెండెంట్ నిర్వహిస్తారన్నారు. హెచ్ ఓ డి లందరూ తమ సహకారాన్ని అడ్మినిస్ట్రేటర్‌కు అందించే విధంగా సమన్వయంతో పనిచేయాలని అందరూ కలిసి ఒక టీం వర్క్ గా ప్రజల కోసం కోసంపనిచేయాలన్నారు.టచ్ ఓ డి లందరూ తమ డిపార్ట్‌మెంట్ అభివృద్ధి కోసం వారికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను త్వరితగతిన అడ్మినిస్ట్రేటర్ అధికారికిఅందజేయాలన్నారు. జిజిహెచ్ నందు ప్రతి విభాగంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించిన నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖలో ఉన్నటువంటి ప్రతి విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయుటకు కావలసిన నివేదికలను తయారు చేయాలన్నారు.ప్రజలకు సేవలు అందించడంలోఎంతో ముఖ్యమైన స్థానం జిజిహెచ్ కు ఉన్నదని , గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి,ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంకా చొరవ తీసుకొని పనిచేయాల్సి ఉంటుందన్నారు.వైద్య శాఖలోని వివిధ విభాగాలలోని శాఖధిపతులతో సమన్వయం చేసుకొని జిజిహెచ్ అభివృద్ధికి కృషి చేసిఅనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల సమస్యలు, అడ్డంకులుఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అధికారులు తాముపనిచేస్తున్న సమయంలో ఆసుపత్రుల్లోఎలాంటి మార్పులు తీసుకురావాలి, ఎలాంటి పరికరాలు తేవాలి అని ఒక నిర్ణయానికి వచ్చి వివిధ మార్పులను చేపట్టాలని తద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు అందుబాటులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని, మంచి నాయకత్వ లక్షణాలతో అందర్నీ సమన్వయంచేసుకొని లక్ష్యాలు చేరుకునే దిశగా అడుగులు వేయాలన్నారు.వివిధ విభాగాలలో ఉన్నటువంటి హెచ్ఓడి లను గౌరవించి వారి సలహాలు,సూచనలు తెలుసుకుని వాటిని కార్యాచరణలో పెట్టే విధంగా చూడాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, జి జి హెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 8న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

# పాపిరెడ్డిపల్లి గ్రామానికి రాక

◆ ప్రజాస్వామ్యవాదులు, శాంతికాముకులు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలి ◆ వైఎస్సీపీ నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపు


◆ హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శ



**అనంతపురం ఏప్రిల్ 02 నవభూమి :**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 8న రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తున్నారు. హత్యకు గురైనా వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్నారని వైసిపి నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన అనంతపురంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు, శాంతికాముకులు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలను అమలు చేయలేక హత్యారాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో పది నెలలవుతున్నా ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. ఇవేవీ అడగకూడదనే దారుణాలకు ఒడిగడుతున్నారన్నారు. దుర్మార్గమైన పరిస్థితి నెలకొంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు. హత్య అనే ఆలోచన కూడా రాని విధంగా ప్రజాస్వామ్యవాదులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివచ్చి కవాతు చేపడదామని కోరారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏ చిన్నదాడి జరిగినా మనతన అనేది లేకుండా కేసులు నమోదు చేశారన్నారు. చివరకు మాపై దాడులు, హత్యలు చేసిన వారికి కూడా పూర్తిగా రక్షణ కల్పించారన్నారు. ఇదేమాదిరి దౌర్జన్యాలు చేయాలని భావించి ఉంటే వారు ఈరోజు మనుగడ సాధించేవారా? అని ప్రశ్నించారు. పరిటాల సునీత తన కుమారులు, సోదరులు, కుటుంబసభ్యులు,బంధువులతో రాప్తాడు నియోజకవర్గంలో హత్యారాజకీయాలకు పాల్పడుతున్నారు. మానవతామూర్తిగా ఉండాల్సిన ఆమె ఇలాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరికాదన్నారు. గతంలో నేను చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడిన మాటలను తరచూ గుర్తు చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో హత్యలు జరిగాయి. ఎంతోమంది సమిదలయ్యారు. ఇదే సమయంలో ఎన్ని కేసులు ఉంటే అంత మంచి పదవులు ఇస్తామంటూ రెచ్చగొట్టేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేయడంతో ఆవేదన, బాధకొద్ది తాను మాట్లాడానన్నారు. తిట్టడంలో తపుకాని నాభావన, ఆవేదనలో తప్పులేదన్నారు. చంద్రబాబు, లోకేష్...మీకు బాధ కల్గింటే క్షమించాలని ఆరోజే చెప్పా...ఈరోజు కూడా క్షమించమని చెబుతున్నా. తిట్టినందుకే నేను దుర్మార్గుడిని అయితే వందలాది మందిని చంపించిన నీ భర్త దేవుడా?. చెప్పు పరిటాల సునీతమ్మా. ఏ రోజూ శత్రువులకు కూడా హానీ కలిగించలేదు. అలాంటి మాపై అభాండాలా? అసత్య ప్రచారాలు చేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత దుర్మార్గాలు, దౌర్జన్యాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఈ పోరాటంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తగా తాము సమిదలయ్యేందుకు సిద్ధంగా ఉన్నాం. వచ్చే ఎన్నికల్లోపు నీకు కాని, నీ కుమారులు, సోదరులకు చేతనైతే మా అన్నదమ్ములను చంపుకోండి. మళ్లీ మేము అధికారంలోకి రాగానే మీరు చేసిన దౌర్జన్యాలు, దుర్మార్గాలన్నింటికీ లెక్క తప్పకుండా సమాధానం చెబుతాం.టమాటా మండీలో వాహనానికి రూ. 2500 వసూలు చేస్తున్నారు. రోజుకు ఏడున్నర లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం పరిటాల కుటుంబానికి వెళ్తోంది. ఈ రోజు మమ్మల్ని ఇబ్బందులు పెట్టి వనవాసం పంపించారు. చివరకు విజయం ధర్మం, న్యాయానిదే అన్నారు. మీ మారణకాండను ఆపేందుకు అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా సిద్ధం. మీ దౌర్జన్యాలపై యుద్ధం చేస్తాం.20 ఏళ్లుగా ప్రజల కోసం పని చేశాం. రామగిరి ప్రాంతంలో ఎంతోమంది పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయించాం. నా సోదరుడూ ఇప్పటికీ అద్దె ఇంట్లోనే ఉన్నాడు. నిజాయితీగా బతుకుతున్నాం. మా వ్యక్తిగత ప్రయోజనాలను వదులుకుని పేదల కోసం పని చేశాం. అలాంటి మాపై అభాండాలు వేస్తున్నారు. మీరే అధికారంలో ఉన్నారు ఒక్కటంటే ఒక్కటైనా రుజువు చేయండి. ప్రకాష్‌రెడ్డి అనే వాడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మనసులో స్థానం సంపాదించుకోవాలని, పేదలకు ఇళ్లు కట్టించాలనే తపనతో పని చేశాడు. బిల్లులు చేయనీయండా అడ్డుపడుతున్నావు. పేదల ఇళ్ల నిర్మాణాలు జరగనీయకుండా అడ్డుకుంటున్నావు. ఓబుళలరెడ్డి కంటే వందలరెట్లు ఎక్కువ చేశారు మీరు. అధికారం ఉంది కాబట్టి కప్పిపెట్టుకున్నారు. ఆమెలో నిజాయితీ ఉంటే పాపిరెడ్డిపల్లి హత్య ఘటనలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అందరిపై కేసు నమోదు చేయించాలి కదా?. ఈ కేసుపై వైఎస్సార్ సిపి లీగల్ సెల్ నాయకులు ఎస్పిని కలిసి ఫిర్యాదు చేయనున్నారు. అప్పటికీ న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయిస్తారు.

### అనంత ఆణిముత్యాలు కింద ఆర్థికంగా

# వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం అందించాలి



**అనంతపురం, ఏప్రిల్ 02 నవభూమి :**అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంత ఆణిముత్యాలు కింద జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు ఎంతవరకు మేలు చేయగలుగుతామో అంత మేలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా సామాజిక ఆర్థికంగా వెనుకబడి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులను గుర్తించి కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. నిజమైన అర్హత ఉన్న పిల్లలు ఎవరు అనేది క్షేత్రస్థాయిలో గుర్తించాలని, ఎస్టీ, ఎస్సీ, బీసీ, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఫోక్సో కేసుల బాధితుల కుటుంబాలకు అందించేలా చూడాలన్నారు. ఆర్థిక సహాయం కోసం ఒక దరఖాస్తు వచ్చినప్పుడు సంబంధిత జిల్లా అధికారులు, మండల తహసిల్దార్, ఆర్డీవోల నివేదికలు ఖచ్చితంగా ఉండాలన్నారు. దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, ప్రభుత్వ పథకాల కింద లబ్ధిపొందిన వారిని అనర్హులుగా గుర్తించాలన్నారు. నిజాయితీగా అర్హులను గుర్తించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, జాయింట్ కలెక్టర్ ఉపాధ్యక్షులుగా, డిఆర్వో జనరల్ సెక్రెటరీగా, డిఆర్డిఏ పిడి జాయింట్ సెక్రటరీగా, కలెక్టరేట్ ఏవో ట్రెజరర్ గా, డీఈవో, బీసీ వెల్ఫేర్ డిడి, డిటిడబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్ డిడి, ఎల్డిఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీని 2008వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సొసైటీ కింద ఐదుగురు ఆర్థిక సహాయం కింద దరఖాస్తు చేసుకోగా, వారికి తగిన ఆర్థిక సహాయాన్ని చెల్లించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది.లిఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, బి సెక్షన్ డిటి కుసుమ, తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ మరమ్మతులు విద్యుత్‌కు అంతరాయం

### మండల విద్యుత్‌శాఖ అధికారి రవీంద్రనాథ్

**కాశినాయన ఏప్రిల్ 0 2 ( నవభూమి ):**మండలంలో ఈనెల 4 వ తేదిన శుక్రవారం నరసాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ 33 / 11 కేవీ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ ను సరఫరా నిలిపివేయడం జరుగుతున్నదని , అలాగే వ్యవసాయ కరెంటుకు ఈ నెల 4 తేదీ శుక్రవారం ఉదయం 4 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు సప్లై ఇవ్వబడుతుందని. మిగిలిన కరెంట్ రాత్రి 9 గంటల నుండి ఇవ్వబడును అని మండల విద్యుత్ శాఖ అధికారి రవీంద్ర నాథ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులుసహకరించాలని కోరారు.

## ఘనంగా దళితరత్న బాలకృష్ణ 83వ జయంతి వేడుక



**అమలాపురం రూరల్ (నవభూమి)**అమలాపురం మండలం సాకుర్రు గ్రామం లో దళితరత్న పొలమూరి బాలకృష్ణ 83 వ జయంతి కార్యక్రమం ముత్తాబత్తుల రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొలమూరి నీనా పద్మజ ధర్మపాల్. సర్పంచ్ లు పెదిరెడ్డి రాము గుత్తుల చిరంజీవి. మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొలమూరి బాలకృష్ణ. పొలమూరి రమేష్. మాజీ సర్పంచ్ లు ములపర్తి సత్యనారాయణ. చోల్లంగి సాయిబాబు. బందారు వెంకన్న. అజ్జరపు శేషులు. తాడికొండ తాతీయులు. బొంతు గోపాలం.పి సుబ్బారావు. ఏం యాకోబ్.పి బూటాషింగ్. పి అర్జునరావు. ఎన్ బుల్లియ్య. పులవర్తి రాము. బందారు గంగాధర్. సలాది రాజు. బి సత్యనారాయణ.ఎన్ వెంకటేస్వరరావు. పి సత్యనారాయణ. బి శ్రీను.పి దుర్గ. పి సురేష్. వి బాస్కర్.పి మధు. ఎన్ రామకృష్ణ. ఎన్ రాంబాబు.ఈ సంపతరావు.పి ఆనందకుమార్ ఎన్ చిన్నారి .పి అఖిల్. పి సన్ని. పి బన్నీ. ఏం చరణ్. తదితరులు ఆయన సేవలు కొనియాడారు.

## ఎంఎల్‌సి సోమువీర్రాజు ప్రమాణస్వీకారానికి తరలి వెళ్లిన జిల్లా బిజెపి శ్రేణులు





**అమలాపురం ఏప్రిల్ 2. నవభూమి :**బిజెపి సీనియర్ నేత సోము వీర్రాజు బుధవారము ఎం ఎల్ సిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నందున అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా పూర్వపు అధ్యక్షులు యాళ్ల దొరబాబు మోకా సుబ్బారావు నల్లా పవన్ తరలి వెళ్లగాగోనెమడతల కనకరాజు అయినవిల్లి సత్తిబాబు పొనుగుపాటి శ్రీ నివాస్ గంద్రోతు వీరగోవిందరావు పసుపులేటి మహాలక్ష్మి రావు కొప్పిరెడ్డి విజయ్ అడపా వెంకటరత్నం జి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు అమరావతికి తరలి వెళ్లారు. ఈసందర్భంగా సోమురాజును ఘనంగా సన్మానించి ఆభినందించారు.

## మానవత్వాని చాటిన ఎమ్మెల్యే వేగేశన

### చిన్నారి పాపను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఐదేళ్ల చిన్నారి పట్ల మానవత చాటుకున్నారు. ఉదారతతో దత్తత తీసుకొని బుధవారం నుండి ఆ చిన్నారి మొత్తం బాధ్యతను తీసుకుంటున్నాన ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రకటించారు.మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం మయింది.ఆదరించే వారు లేరు,కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లేదు,చిన్నా భిన్నమైన ఆ కుటుంబంలో ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయారు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ.ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేశారు.బుధవారం ఈ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుంటానని వెల్లడిరచారు.మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయంతో ఆ ప్రాంత ప్రజలు చేతులు జోడిరచి నరేంద్ర వర్మ ఉదారతపై ప్రశంసల వర్షం కురిపించారు.మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితిపై స్పందించారు.ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు.ఆ పాపతో మాట్లాడిరచారు.ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు.ఐదేళ్ల మేఘశ్రీతోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు.ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసిందన్నారు.విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుందన్నారు.ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపోయిం దన్నారు.తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది.

# వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం



బాపట్ల - నవభూమి : వ్యవసాయ వ్యర్థాలు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని,అది మానవాళి ఆరోగ్యంపై విపరీత ప్రభావాన్ని చూపుతుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు.కొండుబొట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఐసిఏఆర్ ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోతే నీటి కాలుష్యం,ఫలదీకరణం,జీవ వైవిధ్యం క్షీణత వంటి విపరీత పరిణామాలు సంభవిస్తాయన్నారు.అందుకే వాటిని వృధా చేయకుండా కంపోస్టుగానూ,పశువుల పెంటగాను మార్చుకుంటే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.ఆర్థిక విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుశీల వ్యర్థాల నిర్వహణ ద్వారా సాగు ఖర్చును తగ్గించుకునే విధానాలను సూచించారు.సేద్య విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్ వివిధ కంపోస్టు విధానాలు,వేస్ట్ డీకంపోజ్,బయోచార్ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశు పోషకులకు నట్టల నివారణ మందు,పాల దిగుబడికి కాల్షియం,ఎదకు రావడానికి మినరల్ మిక్చర్‌లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల పశు వైద్యాధికారి డాక్టర్ కె.విజయ్ ప్రకాష్,ఇతర బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసులు పెడితే.. భయపడే ప్రసక్తే లేదు

## ఎప్పటికీ మాజీ సీఎం జగన్‌తోనే ఉంటా..

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి



నెల్లూరు,ఏప్రిల్ 2,(నవభూమి): :కేసులు పెడితే భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని.. ఎప్పటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే ఉంటానని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తను అప్రూవర్ గా మారినట్లు కొన్ని ఎల్లో చానెల్స్ లో దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.మాజీ మంత్రి కాకాని మీద నమోదైన అక్రమ కేసులో తనను %ూ%1గా చేర్చారని,ఫిబ్రవరి 16న తనను నిందితుడిగా చేర్చితే.. 24వ తేదీ తనకు బెయిల్ వచ్చిందన్నారు.రస్తుం మైన్స్ మీద మైనింగ్ అధికారులకే క్లారిటీ లేదన్నారు.ఈ కేసులో ఉన్న వాకాటి శివారెడ్డి,వాకాటి శ్రీనివాసులకి మైనింగ్ డిడి షోకాజ్ నోటీసులు ఇచ్చారని,7కోట్ల 56 లక్షల పెనాల్టీ వేశారని ఆరోపించారు.ప్రస్తుత మైనింగ్ డిడి బాలాజీ నాయక్ తన పేరు కూడా చేర్చి.. తన మీద పోలీసులకు పిర్యాదు చేశారన్నారు.ఓనర్ కూడా లేని మైన్స్‌లో అక్రమాలు జరిగాయని.. తమపై కేసు పెట్టడం దారుణమన్నారు.

# కావూరుకి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



బాపట్ల-నవభూమి : బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా నియమితులైన కావూరు శ్రీనివాసరెడ్డిని టీడీపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బాజీ ఎంపీటీసీ,(మాజీ) జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ పఠాన్,పఠాన్ కరీముల్లా,బాపట్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సైయాద్ రఫీ,దాస్,కర్లపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జానీ బాషా,కర్లపాలెం మండల ఐటీడీపి నెంబర్ మేకల యిర్మీయా,చంద్ర శేఖర్ రెడ్డి,సురేష్,పార్లి జానీ బాషా,కనగాలా సుభాని,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఐయినంపూడి షాలెంరాజు జన్మదిన వేడుకలు




బాపట్ల -నవభూమి : పట్టణంలో 33వ వార్డ్ ప్రెసిడెంట్ ఐయినంపూడి షాలెంరాజు జన్మదినం సందర్భంగా పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చేతుల మీదగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు తానికొండ దయాబాబు,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ,శీలం శ్రీనివాసరావు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధి కల్పన నైపుణ్యాలపై శిక్షణ




బాపట్ల -నవభూమి : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాలలోని జీవరసాయన శాస్త్ర విభాగంలో భాగంగా ఈపురుపాలెం గ్రామంలో ఐసిఏఆర్ ఎస్సి సబ్ ప్లాన్‌లో భాగంగా ఎస్సి స్వయం ఉపాధి కల్పన నైపుణ్యంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు హస్తకళ నైపుణ్యం గురించి తెలుసుకొని స్వయం ఉపాధి కల్పించుకోవాలని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమానికి జీవ రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సంధ్య సమన్వయ కర్తగా వ్యవహరించారు.ఈపురుపాలెం గ్రామ సభ్యులైన కార్యంపుడి సుబ్బారావు హ్యాండ్ పెయింటింగ్ ను ఏ విధంగా వేయాలి అనేది ప్రదర్శన ద్వారా చూపించడం జరిగిందన్నారు.అదే విధంగా కార్యంపుడి శ్రీనివాసరావు స్క్రీన్ ప్రింటింగ్‌ను ఎలా ఉపయోగించాలో మహిళలకు తెలియపరిచారు.ఈ హ్యాండ్ పెయింటింగ్‌ను మహిళల తమ స్వహస్తాలతో వేసి శిక్షణ పొందారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.హేమ,డాక్టర్ కె. సుశీల,డాక్టర్ ఎం.సువర్ణలత,మహిళలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారికి మాతృ వియోగం



ఆత్మకూరు-నవభూమి : జిల్లాలోని చిట్టమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న పిడుగు వెంకట రమణ మాతృ మూర్తి పిడుగు సుజాతమ్మ ( 85) స్వర్గస్తులైనారు. ఆమె నెల్లూరులోని డాక్టరు వెంకట రమణ స్వగృహం వెంకటేశ్వర పురంలో ఉంటూ ఆమె స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న బంధువులు, శోక సంద్రంలో మునిగిపోయారు. ఆమె భౌతిక కాయాన్ని స్వగ్రామం ఆత్మకూరు కు తరలించినారు. అంతిమ సంస్కారం నిర్వహించారు. విషయం తెలుసుకున్న పలువురు అధికారులు , ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. డాక్టరు వెంకట రమణ ను, ఓదార్చారు.

# ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం





బాపట్ల - నవభూమి : ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం,ప్రజల అభీష్టమే నా మార్గం అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బుధవారం పట్టణంలోని 1వ వార్డులో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం భాగంగా పర్యటించి,ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పెండిరగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు,డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు.డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి,వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు.అభివృద్ధికి వాహకంగా మారే రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు.గునివిని గోపాల కృష్ణారెడ్డి పక్షవాతం వచ్చి బాద పడుతన్న భాదితున్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ. 10,000లు ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మందపాటి ఆంధ్రేయ,సోమాల ప్రసాద్,బీరం మరియమ్మ,చెన్నుపాటి హైమావతి,రమాదేవి,నజ్మ, కామిశెట్టి సాయిబాబు దోనే రమేష్ వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వే అత్యంత పారదర్శకంగా

# వివాదాలు లేకుండా చేపట్టాలి



అమలాపురం ఏప్రిల్2: .( నవభూమి ప్రతినిధి) :భూముల రీ సర్వే ను అత్యంత పారద ర్శకంగా భవిష్యత్తు లో ఎటువంటి వివాదాల కు ఆస్కారం లేకుండా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించా రు. బుధవారం అమరా వతి నుండి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే పైలట్ గ్రామాలు, రెండవ దశ రి సర్వే కార్యక్రమాల సన్నద్ధత 13 నోటిఫికేషన్ జారీ మొబైల్ యాప్, సర్వే బృందం యాప్ లో లాగిన్ అయ్యే ప్రక్రియ, యాప్ లో బృంద సభ్యులు పనితీరు తప్పనిసరిగా విజిబుల్ అయ్యే అం శాలు, నీటి తీరువా వ సూళ్లు, ఇత్యాది అంశా లపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నీటి తీరువా వసూళ్లు ముమ్మరం చేయాలని ఆదేశించిందని ఆ మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు .పైలెట్ గ్రామాలలో రిజర్వే ప్రక్రియను పూర్తి చేసి రెండవ దశలో మండలా నికి రెండు గ్రామాలు చొప్పున సర్వే నిర్వహ ణకు సన్నద్ధం కావాలని ఆదేశించారు ప్రభుత్వం ఇటీవల రీ సర్వే బృంద సభ్యులతో కూడిన మొబైల్ యాప్ ను రూపొందించిందని ఈ యాప్ లో టీమ్ లో ఉన్న వీఆర్వో గ్రామ మండల సర్వేలు సర్వే డీటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరి యు సర్వే ఏడి జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ లాగిన్ అవ్వాలని తెలిపారు ప్రతిరోజు ఈ యాప్ ద్వారా సభ్యులు రీ సర్వే ప్రక్రియపై సాధిం చిన పురోగతిని ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించడం జరుగు తుందన్నారు అదేవిధం గా రీ సర్వే డేటా మరి యు 6 (1) నోటీసులు ఈ యాప్ ద్వారానే సమర్పిం చాలన్నారు రైతుల సమ క్షంలోనే రీసర్వే చేయా లని,సంబంధిత రైతుతో పాటు, చుట్టు ప్రక్కల రైతులను కూడా పిలవా లని సూచించారు. భూముల రీ సర్వే ప్రక్రి యను అత్యంత పారద ర్శకంగా నిబద్ధతతో భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా చేపట్టాలన్నారు. భూముల రికార్డులను పరిశీలించారు. సర్వే నంబర్ల ఆధారంగా రైతు వారీగా భూ విస్తీర్ణం పై ఆరా తీశారు. గ్రామంలోని భూముల వివరాలను సమగ్రంగా తెలియజేస్తూ, రీ సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ-సర్వే ప్రక్రి యను నిర్వహించాలని సూచించారు. సమగ్రరీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలన్నారు ప్రతి దశలో చేయాల్సిన పనులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్వేలోఎక్కడా ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా. కచ్చితత్వంతో కార్యక లాపాలు కొనసాగించా లని దశలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు . గ్రౌండ్ ట్రూతింగ్ తర్వాత చేపట్టాల్సిన గ్రామ సభ లు, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితరాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గ నిర్దేశం చేయాలన్నారు రైతులకు ఖచ్చితమైన డేటాతో రికార్డులు అందించేం దుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు. సర్వే నిర్వ హణ విషయాల్ని నోటీసు ద్వారా యాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు రైతులకు ఏదైనా సర్వే ప్రక్రియపై సందేహాలుంటే క్షేత్రస్థాయి సిబ్బంది నివృత్తి చేయా లన్నారు వారితో సర్వే విషయమై వారికి నివృత్తి చేయాలన్నారు. గ్రామా లలో నిర్వహించే రీసర్వే సర్వే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సంబం ధిత రైతులకు ముంద స్తుగా తెలియజేస్తూ వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించా లని సూచిం చాలన్నారు ఈ సర్వే తో రైతులకు ఏవిధంగా కచ్చితమైన కొలతలతో ముమ్మందు భూ రికా ర్డులు అందుబాటులోకి వస్తాయో రైతులకు వివరించాలన్నారు . రీసర్వే తర్వాత భూ హక్కు పత్రాలు తేడా లే కుండా చూడాలని అధి కారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చి భూముల వర్గీకరణతో భూ రికార్డులను డిజిట లైజేషన్,చేయాలన్నారు.సమగ్ర వివరాలతో కూడి న రికార్డులను తయారు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రికార్డుల తయారీలో రెవెన్యూ, అర్బన్ ల్యాండ్ విభాగం, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయం వహించాలని, అందరి వద్ద ఒకేలాంటి రికార్డు ఉండేలా తగిన జాగ్రత్తలు వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పి శ్రీకర్, డి అఖిల కే మాధవి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే ప్రభాకర్, ఎస్ డి సి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై శాంతియుత ర్యాలీ

◆ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి




బాపట్ల-నవభూమి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సంతాపం తెలియజేస్తూ సమగ్ర దర్యాప్తు చేయవలసిందిగా కోరుతూ పట్టణం పట్టణంలో యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం అధ్యక్షులు ఎఫ్ డబ్ల్యూ కోల్ ఆధ్వర్యంలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు.ప్రవీణ్ పగడాల మృతిపై వెంటనే విచారణ చేపట్టాలని, యు వాంట్ జస్టిస్ అని నినాదాలు చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోగత 24వ తారీఖున పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, వారి యొక్క మరణం యావత్తు తెలుగు రాష్ట్రాల వారి యొక్క హృదయాలను చాలా గాయపరిచిందని ఇలా ఆశాల మృతి చెందడం వారి యొక్క మరణానికి అనేక రకాలైన కోణాలలో అనుమానాలు వ్యక్తపరుస్తున్నామన్నారు. ఈ నేపధ్యం లో సమగ్ర దర్యాప్తు ప్రభుత్వం తీసుకొని తగు న్యాయం చేయవలసిందిగా రాష్ట్రంలో క్రైస్తవ మైనారిటీలకు భద్రత చేకూర్చి సేవకులకు రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. క్రైస్తవులపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలన్నారు.వీరి నిరసన కార్యక్రమానికి దళిత సంఘాల నాయకులు మద్దతు పలికారు.







పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరుతూ యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో విలియం బూత్ కాలేజీ నుంచి అంబేద్కర్ సర్కిల్ ఓల్డ్ బస్టాండ్ సీల్ రోడ్ సెంటర్ మీదగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ అర్జీ అందజేసినారు. నల్ల రిబ్బన్ ధరించి భారీ ర్యాలీ చేపట్టారు. సువార్తికుడు పగడాల ప్రవీణ్ పై అసాంఘిక శక్తులు కావాలనే అసత్య కథనాలు చేస్తున్నాయని, మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా పగడాల ప్రవీణ్ మృతిపై అసత్య కథనాలు ప్రసారం దురదృష్టకరమని అన్నారు. శాంతియుతంగా ప్రార్ధనలు చేసుకుంటూ సమాజం బాగుపడాలని కోరుకునే క్రైస్తవ లోకం పై ఈ విధమైన దాడులు చేయటం అన్యాయం అని అన్నారు. పగడాల ప్రవీణ్ కు ఏదుర అలవాట్లు లేవని, కావాలనే ఆయనను బ్యాడ్ చిత్రికరిస్తున్నారని అన్నారు. ఆయన మృతి ఒక మిస్టరీగా ఉందని అన్నారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత క్రైస్తవ లోకంపై దారుణమైన కుట్రలు జరుగుతున్నాయని వీటికి ముగింపు పలకాలని వారు కోరారు. వందలాది ఫేక్ వీడియోలు క్రైస్తవ లోకాన్ని తప్పుపడుతూ తమ మనోని, నిబ్బరాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని, వీటికన్నింటికీ దేవుడే సమాధానం చెబుతారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపించి నిజమైన దోషులను సమాజం ముందు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు, సంఘ పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.


# మీ సమస్యల పరిష్కారమే నా కర్తవ్యం

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల -నవభూమి : ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం,పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా కర్తవ్యంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేశగేన ప్రజా దర్బార్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు.తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారన్నారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి,వాటి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు.పెన్షన్‌ల కోసం వృద్ధులు,వికలాంగులు,మహిళలు, ఉద్యోగాల కోసం యువత,విద్య,వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.

# నాపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై న్యాయపోరాటం చేస్తా..సునీత




అయినవిల్లి నవభూమి :అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామానికి చెందిన సునీత.తాను గల్ఫ్ దేశాలకు వీసాలతో పాటు. విమానం టికెట్లు బుక్ చేస్తానని.. తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరుకు చెందిన నవీన్ జయలక్ష్మి దంపతులు నన్ను కోరగా వారి ఇద్దరు కుమార్తెలను గల్ఫ్ దేశానికి పంపడం జరిగిందని. వీరిలో ఒక కుమార్తె నేటి వరకు గల్ఫ్ దేశంలో ఉద్యోగం చేసుకుంటుందని.. రెండవ కుమార్తె శారద అక్కడ చేస్తున్న ఉద్యోగం నచ్చక ఇంటికి వచ్చేస్తానని. తనతో పాటు కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగిందని. ఆమెను ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నం చేసే సమయంలో. వారు వేరే ప్రయత్నంలో శారదను ఇండియాకు రప్పించారు. తరువాత తనను సంప్రదించకుండా వారు జిల్లా పోలీసు ఉన్నత అధికారులను ఆశ్రయించి. తనపై ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో మార్టేరు ప్రాంతానికి చెందిన కొన్ని ఎలక్ట్రానిక్ చానల్స్ ప్రతినిధులు తమపై తప్పుడు ప్రచారం చేసేసారని సునీత అయినవిల్లి పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో ఆవేదన వ్యక్తం చేసింది. నవీన్ జయలక్ష్మి దంపతులు జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో నేను ప్రతి రోజుపోలీస్ స్టేషన్కు వచ్చి వెళుతున్నానని. నేను ఎక్కడికి పారిపోలేదని. నాకు ఫోన్ చేసి విషయాలు తెలుసుకోవచ్చునని. వారు వచ్చి మాట్లాడకుండా. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వారి మాటలను నమ్మి కొన్ని ఎలక్ట్రానిక్ చానెల్స్ వారు తాను యువతులను గల్ఫ్ దేశాలకు అమ్మేస్తున్నానని. తన కుటుంబ పరువు పోయేలా చేసిన పాత్రికేయులపైన. నవీన్. జయలక్ష్మి పై న్యాయపోరాటం చేస్తానని పేర్కొంది.

# ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలి.. తాసిల్దార్ జివిసుబ్బారెడ్డి



కొరిశపాడు, ఏప్రిల్ 2 (నవభూమి) కొరిశపాడు మండలంలో రేషన్ కార్డులకు ఈ కేవైసీ పూర్తికాని లబ్ధిదారులు గ్రామంలో ఉన్న రేషన్ డీలర్లు లేదా ఎండికే ఆపరేటర్ల వద్ద వెంటనే ఈ కేవైసీ చేయించు కోవాలని తాసిల్దార్ జి వి సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. ఈ కేవైసీ చేయించుకుంటేనే వచ్చే నెలలో రేషన్ సరుకులు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతంపై ధన్యవాదాలు

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, ఏప్రిల్ 2 (నవభూమి) ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో భాగంగా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచా యతీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపి పర్చూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ పెద్దగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి పర్చూరు నియోజకవర్గంలో అధినేత చంద్రన్న పర్యటనను క్రమశిక్షణతో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అలాగే పి4 కార్యక్రమంలో భాగంగా అధినేత పిలుపుతో కదలి వచ్చిన బంగారు కుటుంబం, మార్గదర్శులకు ,పర్యటనను ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికారులు, పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.